ఆతనికి అవతారాలమీద మామూలుగా నమ్మకం లేదు. కాని గోడ మూలనుంచి చటుక్కునవచ్చి చటుకుని మాయమైపోయిన ఆవ్యక్తి నిజమైన మనిషోకాదో అని అనుమానం వచ్చింది.

"ఆవతలికి ఈడుసుకుపోండి నేను సీరకట్టుకొత్తాను" అని ఆగోంతుక అదుర్ధంగా మళ్ళీ అంది" నేనొచ్చేదాక అయ్యని పిలవకండేం?

శ్రీనివాసరావు చెప్పినట్టు చేసి గది ఆవతల నిలబడ్డాడు సుబ్బయ్య గుర్రు సమతాళంలో వినపడుతుంది సాయంత్రం కుర్చీలో కూర్చుని నిద్ర పోగల వ్యక్తుల్ని చూస్తే అతనికి డోకు.

గదిలోంచి మంచిదేహపుష్టిగల నల్లటి యువతి ఇవతలికి వచ్చింది.

"నేను నీళ్ళగదిలో ఉన్నానని ఆరితో అనకండేం? నంపెత్తారు! కొత్తగా నిన్నే పింగానీ నీల్లతొట్టి కొనిపించింది అమ్మాయిగోరు ఎవరూ లేరు గందాని అందులో కూసుని నీల్లోసు కుంటుంటే నటుకుని నప్పిడయింది గోడమూల దాకున్నాను. సీరసుట్టబెట్టీ లోనకొచ్చి తలూపేశాడు ఆబాకు సూస్తే ఇట్టట్ట కొట్టుకున్నాయి

"ఏడ పోయావే ఎన్నిసార్లు పిలిచిన పలకతేదు?"

"దొడ్లో నీల్లోసుకూంటున్నానండి, బాబుగారు దొంగ పడ్డాడండి"

"ఆ( ? "

సుబ్బయ్య మెల్లగా లోపలికి వచ్చాడు శ్రీనివాసరావునిచూపి నువ్వింక ఉన్నావా? ఎల్లిపోయావనుకుంటున్నాను.

సుబ్బయ్య కిందపడుకున్నా యువకుడివేపు చూపి .కళ్ళు పెద్దవి చేసి ఓరి వెదవ! ఎప్పుడోచ్చా? ఇదెంటి సేతులు కాళ్లు కట్టెశారేం

"నన్నుబాకుతో పొడవబోయాడండి?

"ఏడిశాడు! పొడవబోయాడూ? యెదవ! గంగీ. ఇప్పు కాఫీతాగుతావురా

యువకుడు లేచి కూర్చున్నాడు గంగమ్మ కట్టు విప్పుతూంది.

"నాకు డబ్బుకావాలి. నీ కీడువాబిద్దలుగోట్టి తీసుకుపోదామని వచ్చా ఇంతలోనే నువ్వొచ్చావ్"

"నాదగ్గర డబ్బు లేందే?"

"దానిదగ్గర లేదూ?"

"దానిదగ్గరా లేదు!"

శ్రీనివాసరావుకి తనెరగని లోకం మధ్యకు వచ్చినట్టయింది.

"ఎవరండి ఈఅబ్బాయి?"

"వెంకట్రామయ్య!"

ఆపేరులో అన్నివిషయాలు ఉన్నట్టుసంతృప్తితో సుబ్బయ్య అవతలికి వెళ్ళి పోతున్నాడు వెంకట్రామయ్య గబుక్కున అన్నాడు "నాకుడబ్బియ్య"

"లేదు!"

ఏందుకుంటుంది"?

"ఏం?"

"ఆవారికి పెడుతుందిగా"

"ఆఁ!?"

"ఇద్దరూ ఇంతక్రితమే కార్లో ఎక్కి పోయారు నేనొచ్చేముందె రోడ్డు పక్కని బాక్కుని చుశాను."

"పిచ్చిముండ. ఆయెదవలో యేముందో కోతిలాగ ముక్కు ఆడూను పైగా డబ్బునెంజ"

"పొద్దునమెయిల్లో వచ్చాను. తిండిలేదు"

"గంగమ్మా! ఆడికేదన్న తిండానికి పెట్టు"

"గంగమ్మ శ్రీనివాసరావు వేపు తిరిగి చిరునవ్వు నవ్వుతు వెళ్ళిపోయింది. శ్రీనివాసరావు సుబ్బయ్యను అడిగాడు యువకుని చూపిస్తూ మీ -!"?

"అబ్బాయి!"

